# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 202 సోమవారం | 12 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


## ప్రయాణికులకు గుడ్ న్యూస్



రేపటినుంచి అందుబాటులోకి పుష్ పుల్

8లో



8లో..

## లోగోను మార్చడం కాదు.. పరిపాలనలో మార్పు చూపించండి

ముఖ్యమంత్రి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం

రెచ్చగొట్టే విధానం సరికాదు

బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్



2లో..

## జాతరను విజయవంతం చేయాలి

అధికారులు నిబద్ధత, అంకితభావంతో పనిచేయాలి

ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్



2లో

## కలిసికట్టుగా ఉందాం.. రాజకీయంగా ఎదుగుదాం

పద్మశాలి సంఘం జాతీయ మాజీ అధ్యక్షులు ఈగ మల్లేశం

ఘనంగా భక్త మార్కండేయ మహర్షి జయంతి




# అప్పులపాలైనం..!



**బిల్లులు రాక బికారులైన సర్పంచులు**

**సొంత ఖర్చులతో గ్రామాల్లో అభివృద్ధి**

**కొత్త ప్రభుత్వంలోనూ చిన్నచూపే..**

**స్పెషల్ ఆఫీసర్లతో సరిపెట్టి బిల్లులు చెల్లించని సర్కార్**

**రాజకీయాలంటేనే జంకుతున్న నాయకులు**

దేశానికి పట్టుగొమ్మలైన గ్రామపంచాయతీలు నేడు పెద్దదిక్కు లేక దిక్కులు చూస్తున్నాయి. పంచాయతీ పాలనలో ప్రధాన భూమిక పోషించాల్సిన సర్పంచుల ఐదేళ్ల పాలన ముగియడంతో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించేందుకు ససేమిరా అంటోంది. గ్రామాల్లో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగు నీరు లాంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. అయితే గత కొంత కాలంగా గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం చిల్లి గవ్వ కూడా మంజూరు చేయకపోవడంతో సర్పంచులే సొంత నిధులతో వివిధ పనులను పూర్తి చేశారు. దీంతో ఒక్కో సర్పంచ్‌కు కనీసం రూ.20 లక్షలనుంచి రూ.40 లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పుడు సర్పంచుల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిగా మారింది. అటు పదవీ పోయింది.. ఇటు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక సర్పంచులు అప్పుల పాలయ్యారు. దీంతో రాజకీయాలంటేనే నేడు జంకే పరిస్థితి నెలకొందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

- వరంగల్ వాయిస్, దోర్నకల్

వివరాలు 2లో..